# సీతాకల్యాణం

పి. శ్యామల

ఆఫీసు నుంచి వచ్చి అలసటగా వాలిపోయింది సీత పడక్కుర్చీలో. లోపల నుంచి సీత తల్లి రాధమ్మగారు కాఫీగ్లాసుతో కూతురి దగ్గరకు వచ్చింది. సీత కాఫీతాగి గ్లాసు కిందపెట్టింది.


'సీతా! ఇంకో గంటలో నిన్ను చూసుకుందుకు వాళ్ళు వస్తామన్నారు!' చల్లగా కబురు చెప్పిందావిడ.

'ఎవరమ్మా వాళ్ళు?' నవ్వింది సీత.


'ఎవరేమిటి!....ఇదేం చోద్యం తల్లీ!.... పెళ్ళివారు!'

'ఓహో!' తలపంకించింది సీత.

'తలతిప్పటం కాదు. లే....లేచి త్వరగా తయారవు' గ్లాసు తీసికెళ్ళిపోయిందావిడ. అమ్మ



వెళ్ళిపోయాక సీత ఎందుకో భారంగా నిట్టూర్చింది. భగవాన్! ఆడదానికి పెళ్ళిచూపులు ఓ అగ్ని పరీక్ష. ఆఫీసులో ఇంటర్వ్యూలోనన్నా ఎలాగో నెగ్గొచ్చుగానీ, ఈ పెళ్ళిచూపులనే ఇంటర్వ్యూలో నెగ్గటం చాలా కష్టం. తనకు యిలాంటి అనుభవాలు బాగా పాఠాలు నేర్పాయి. 'ఇదుగో అమ్మాయ్. లే....నడు కొంచం...ఇదుగో ఓ పాట పాడు....ఇదుగో ఈ బుక్ చదువు....' అంటూ చాలా పెళ్ళిచూపులు వేధించాయి. ఏం నడవక



కుమారి ఎ. ఉషారాణి
డాటర్ ఆఫ్ శ్రీ ఎ. తిరుపతిరెడ్డి
లైవ్‌స్టాక్ ఆఫీసర్, ఆర్. సి. డి. బ్లాక్
18-2-64 కొర్లకుంట-517 501
తిరుపతి పోస్ట్, చిత్తూరు జిల్లా
సీనియర్ ఇంటర్ చదువుతున్నారు. వయసు 16 సంవత్సరాలు. రకరకాల పుస్తకాలు చదవడం హాబీ.

కుమారి టి. అనుపమ
కేరాఫ్ శ్రీ కమలాకరప్రసాద్
25-143 శివాజీవీధి
నూజివీడు-521 201
కృష్ణా జిల్లా
బి. కాం.-మొదటి సంవత్సరం చదువుతున్నారు. వయస్సు 19 సంవత్సరాలు. పుస్తక పఠనం, రేడియో కార్యక్రమాలు వినడం-హాబీలు.

కుమారి కె. రేణుక
కేరాఫ్ శ్రీ కొత్త శంకరయ్య
రామ్‌బజార్
జగిత్యాల
కరీంనగర్ జిల్లా
ఎస్. ఎస్. సి చదువుతున్నారు. వయసు 15 సంవత్సరాలు. సినిమాలన్నా, పాటలన్నా చాలా యిష్టం.

కుమారి బి. పద్మ
డాటర్ ఆఫ్ శ్రీ బి. ఆర్ కె. రావు
ఎస్. వి. నగర్, తిరుపతి
చిత్తూరు జిల్లా
పదవ తరగతి చదువుతున్నారు. వయసు 17 సంవత్సరాలు. వివిధ ప్రదేశాలు చూడడం అంటే ఆసక్తి. రచనలు చేయటం అంటే ఇష్టం.

పోతే కుంటిదనా! బుక్ చదవకపోతే చదువురాని పల్లెటూరి పశువనా!....అబ్బ! ఈ మగపెళ్ళివారికి ఎన్ని తెలివితేటలు పెట్టాడా మాయదారి దేవుడు! మరి అబ్బాయి మాత్రం రాయిలా అలా కుర్చీలో కూర్చోవచ్చా! అయినా తను వాళ్ళ ముందే నడిచి వస్తుందిగా! మళ్ళీ నడవమని సతాయించటం దేనికో! ఒకసారి జరిగిన అనుభవం గుర్తొచ్చి నవ్వుకుంది సీత. ఒకసారి సీతకు యిలాగే పెళ్ళిచూపులు జరిగాయి. అబ్బాయి బాగానే వున్నాడు. కానీ మరీ దద్దమ్మలా కనిపించాడు. సీతను రకరకాల ప్రశ్నలు వేశారు. లేపమని, పాట పాడమనీ, నడవమనీ. వీటితో సీతకు చిరాకెత్తింది. ఈ సంబంధం ఎలాగో తప్పించుకోవాలనుకుంది. వాళ్ళు నడవమన్నప్పుడు కాస్త కాలు పట్టి నడిచింది. అంతే. ఇక వాళ్ళకు అనుమానమేసి 'కుంటి పిల్లను కట్టబెడదామనుకున్నారా!' అని గైఁ యని లేచారు.

'అబ్బే లేదండి కాలు కాస్త బెణికింది' అంది సీత యింకా వాళ్ళకు అనుమానం కలిగేలా!

'వుహూఁ అదేం వీల్లేదు. ఆ కాలు నీకు యిప్పుదే బెణకాలా! మమ్మల్ని యింకా మోసం చేద్దామనుకుంటున్నారా!' అంది అబ్బాయి తల్లి కోపంగా.

'లేదమ్మా! యిందాక అమ్మాయి మీ ముందేగా నడిచిందీ! మిమ్మల్ని మేము మోసం చేస్తామా!' అన్నాడు సీత తండ్రి.

"ఇందాక మేము సరిగా గమనించలేదు. ఇప్పుడు నడిపించటమే మంచిదైంది' అంటూ వాళ్ళు వెళ్ళిపోయారు. వాళ్ళు వెళ్లాక తేలిగ్గా వూపిరి పీల్చుకుంది సీత. ఆ పైన సీత తండ్రి సంగతి తెలుసుకుని ఘాటుగా మందలించటం వేరే విషయం. ఆ సంగతి గుర్తొచ్చి యిప్పటికీ నవ్వుకుంటుంది. ఈ ఇంటర్వ్యూ ఎలా వుంటుందో అనుకుంటూ లేచింది.

"ఏమ్మా యింకా కాలేదా! వాళ్ళొచ్చేస్తున్నారు!" అంటూ సీత తండ్రి వుమాపతి కూతురికి వార్నింగ్ యిచ్చి లోపలికి వెళ్ళిపోయాడు.

మరో పదినిమిషాల్లో వాళ్ళు రెండు రిక్షాల్లో దిగటం కిటికీగుండా చూసింది సీత. అతనూ... అతని తల్లీ, తండ్రీ, మరో యిద్దరు-దిగి లోపలికి వస్తున్నారు.

సీత పెళ్ళిచూపులకంటూ ప్రత్యేకంగా ఏమీ అలంకరించుకోలేదు. రోజూ ఆఫీసుకు ఎలా తయారవుతుందో అలాగే తయారైంది. రాధమ్మగారు కూతురి దగ్గరికి వచ్చి, "ఇప్పుడు నీకు పెళ్ళిచూపులని మరిచిపోయావేమే!....లే....లేచి నాపట్టు చీర కట్టుకుని, నగలు పెట్టుకో!" అంది మందలిస్తున్న ధోరణిలో.

"కిరీటం కూడా ఎక్కడన్నా వుంటే తీసుకురామ్మా పెట్టుకుంటాను! ఏమిటమ్మా నీ చాదస్తం!"

"అయ్యో! ఏవిఁటే ఆ మాటలూ! నీ వెటకారం పోనిచ్చుకున్నావ్ కావు. ఈ కాస్సేపన్నా నా మాట విను. వాళ్ళొచ్చేశారు." ఈసారి బ్రతిమిలాడింది ఆవిడ.

'నేను అవన్నీ పెట్టుకోనమ్మా! నాకు అలా అలంకరించుకోవటం నచ్చదు. అలా అలంకరించుకుని....అలంకరించుకుని విసుగెత్తుతోంది. ఈసారి యిలాగే పోతాను' ఖండితంగా చెప్పింది సీత.

'ఏమో తల్లీ యిక నీయిష్టం. నేను చెప్పాల్సింది చెప్పాను' అని గొణుక్కుంటూ వెళ్ళిపోయింది రాధమ్మ.

పెళ్ళి చూపులు మొదలయ్యాయి. వెళ్ళగానే అందరికీ నమస్కారాలు చేస్తూ తండ్రి పక్క సోఫాలో కూర్చుంది. అందరినీ పరిశీలనగా చూస్తూన్న సీత దృష్టి లావాటి స్త్రీ పైన పడి అలాగే చూస్తుండిపోయింది. ఈవిడ ఆయనగారి తల్లయి వుంటుంది కానీ....కానీ....ఆవిడని ఎక్కడో చూసినట్టుందే....ఎక్కడబ్బా! సరిగా గుర్తురావటం లేదు. కాస్సేపు ఆవిడనే చూసి గుర్తుకు రాకపోవటంతో అతన్ని చూసింది. కొంచెం రంగు తక్కువున్నా చాలా కళగా వున్నాడు. మగసిరి వుట్టి పడుతోందనిపించింది సీతకు.

'మీరే ఆఫీసులో పని చేస్తున్నారు?' అతనడిగాడు. చెప్పింది సీత. అతనే ఆఫీసులో పని చేస్తున్నాడో చెప్పాడు.

పెళ్ళిచూపుల తంతు ముగిసింది. సీత అదృష్టం బాగుండి, వాళ్ళు అడ్డదిడ్డమైన ప్రశ్నలెయ్యలేదు. 'అమ్మయ్య' అనుకుంది సీత. అబ్బాయి తల్లి అంది 'అన్నయ్యగారూ! అమ్మాయి మాకు బాగా నచ్చింది! మరి తక్కిన విషయాలు కూడా మాట్లాడుకుంటే....' ఆ కంఠస్వరం ఎక్కడో విన్నట్టనిపించింది సీతకు. చచ్చినా

గుర్తుకు రాలేదు. తక్కిన విషయాలంటే.... కట్నాలూ....లాంఛనాలా!....

'కట్నాలూ.... లాంఛనాలూ కూడా తేల్చుకుంటే' ఆవిడ సీత సందేహాన్ని నివృత్తిచేసింది.

సీత అనుకున్నదంతా అయింది. సీత పిడికిళ్ళు తనకు తెలీకుండానే బిగిసుకుపోయాయి. కోపంగా ఆవిడ వంక చూసింది. సీతను ఆవిడ చూడలేదు. తన ధోరణిలో చెప్పుకుపోతోంది.

'మీరే చెప్పండి....' ఉమాపతి అంటున్నాడు.

'చూడండి ఉమాపతిగారూ! మాకున్నది ఒకే ఒక అబ్బాయి. ఘనంగా కట్నం తీసుకుని వివాహం చేయాలనుకుంటున్నాం తెలుసుగా! మా వాడికి ఎనిమిది వందలు జీతం.' గర్వంగా అంది. ఓహో ఈవిడ గర్వం యిదా! మరి నేనూ ఉద్యోగం చేస్తున్నాగా. నాకూ ఏడొందలు యిస్తారు—అనుకుంది సీత నవ్వుకుంటూ. 'మా వాడికి ఇరవై వేలు యిస్తామని వస్తున్నారు' తిరిగి అందావిడ.

తండ్రి ఏం మాట్లాడుతాడో అని ఎదురు చూస్తోంది సీత. ఈసారి తను కలగచేసుకోవాలి తప్పదు. తనూ ఉద్యోగం చేస్తూందిగా. తనెందుకు యివ్వాలి కట్నం? కట్నం యిచ్చి వివాహం చేసుకోరాదని తను ఈ మధ్య కాలంలో నిర్ణయించుకుంది.

'క్షమించండి – నేనూ అంత యివ్వగల స్థితిలో లేను. అమ్మాయి ఉద్యోగం మీదనే ఆధార పడుతున్నాం. దీని తర్వాత మరో నలుగురు ఆడ పిల్లలున్నారు. ఈమెకు పదివేలు పోసి బి. ఎస్‌సి వరకూ చెప్పించాం....మరి కట్నం కూడా అంత యివ్వాలంటే....' ఉమాపతి నసిగాడు. 'అబ్బే అదేం లాభం లేదు. మొన్నో సంబంధం పాతిక వేలు ఇస్తామని వచ్చారు. కర్మకాలి జాతకాలు కుదర లేదు. పైగా గోత్రం ఒక్కటైంది' ఆవిడ పెదవి విరుస్తూ అంది.

ఆవిడ ధోరణి చూస్తున్న కొద్దీ కంపరం కలగసాగింది సీతకు. 'ఛీ....ఛీ ఏం మనుషులూ!' అనుకుంది.

'చూడండి ఉమాపతిగారూ! మీ అమ్మాయి కాస్త బాగుంది కాబట్టి ఓ ఐదు వేలు తగ్గిస్తున్నాం తెలుసా?'

ఈసారి ఒళ్ళు మండిపోయింది సీతకు. ఇక లాభం లేదు. ఈవిడని ఓ పట్టు పట్టాల్సిందే!

## చిక్కుముడి

ఆకాశం అందుకొన్నా....
"ఆడదాన్ని నమ్మకు!"
అంటున్నాడు మగవాడు–

ఎంచేత?
పుట్టినప్పటి నుండి
పెళ్ళయేవరకు—
తల్లిని నమ్ముతున్నాడు గదా!
మరి పెళ్ళాన్నెందుకు నమ్మడు?
తన భార్య కూడా రేపటి
'తల్లి' అని
తన బిడ్డలు జీవితాంతం
తల్లిని నమ్ముతారని

తెలిసి కూడా—
ఎందుకిలా చెబుతాడు?
ఎలా వచ్చిందీ నానుడి?
ఎంచేత పడిందీ
అపార్థాల చిక్కుముడి??
తరతరాలుగా ఇది మగవాడిలో
జీర్ణమైన బానిసభావమా?
లేక—
తన బలహీనతలను దాచుకునే
అమానుషయత్నమా?
లేక—
స్త్రీస్వేచ్ఛను అరికట్టే కపట వాక్యమా??

—ఎం. కె. శాంతి

'ఏవండీ మీ అబ్బాయికి జీతమెంత?' అడిగింది సీత.

ఆవిడ తెల్లబోయింది సీత ప్రశ్నకు. వింతగా ఆశ్చర్యంగా సీత వంక చూసి 'ఎందుకూ! ఎనిమిది వందలు' అంది.

'అయితే నాకూ ఏడొందలు యిస్తున్నారు. నేనూ మీ అబ్బాయితో సమానంగా ఉద్యోగం చేస్తున్నాను. మీ అబ్బాయికి మీరెంత పోసి డిగ్రీ చదివించారో మావాళ్ళు నాకు అంతే పోసి డిగ్రీ చదువు చదివించారు. మరి యిక నేనెందుకు మీ అబ్బాయికి కట్నం యివ్వాలో సెలవిస్తారా?' కాస్త ఘాటుగానే అడిగింది సీత.

ఆవిడ కాస్సేపు చలనం లేని బొమ్మలా ఐపోయి సీత వంక చూసి 'అదేమిటమ్మాయ్ అది తర తరాల నుంచి వస్తున్న ఆచారం!! అంది.

'ఆచారం! ఆచారం అనే పేరుతో వేలకు వేలు కట్నాలు తీసుకుని ఆడపిల్ల తలిదండ్రులను బికారులుగా చేయటం ఆచారమా!' వ్యంగ్యంగా అంది సీత. ఆవిడ క్షణం సేపు మాట్లాడ లేదు. వింత జంతువును చూసినట్లు సీతను చూసింది. సీత అది లెక్క చేయలేదు.

'చూడండి! మిమ్మల్ని ఎక్కడో చూసినట్లుగా వుంది. మీ కంఠ స్వరం కూడా ఎక్కడో విన్నట్లుగా వుంది. దయచేసి ఎక్కడో చెప్తారా?' అని అడిగింది.

'ఎక్కడ విన్నావు?' అడిగింది ఆవిడ. అంతే! సీతకు చటుక్కున గుర్తొచ్చింది. ఒకానొక స్త్రీల మీటింగులో వరకట్న నిషేధం గురించి అనర్గళంగా వుపన్యసించింది. అంతేగాక రేడియోలో కూడా చాలా ప్రసంగాలిచ్చింది.

'మీరు....మీరు ఐరావతమ్మగారు కదూ!' అంది సీత సూటిగా చూసి. అంతే! ఐరావతమ్మ మొహం గోడకు సున్నం వేసినట్లైపోయింది.

'అవునూ' అంది.

'మీరు ఎన్నోసార్లు స్త్రీల మీటింగుల్లో వరకట్న నిషేధం గురించి వుపన్యాసాలిచ్చారు కదూ! పైగా రేడియోలో ప్రసంగాలిచ్చారు. అటువంటి మీరేనా మీ అబ్బాయికి కట్నం తీసుకోవాలనుకుంటున్నారు....అంటే అన్నీ మాటల వరకేనన్నమాట; ఆచరణలో మాత్రం కాదన్నమాట!'

'సీతా! ఏమిటది!' ఉమాపతి మందలించాడు. 'అవునూ! ఏదో ప్రజలకు అన్నీ చెప్తుంటాం! అన్నీ ఆచరించాలని ఎక్కడుంది?' అంది ఐరావతమ్మ.

'చూడండి ఐరావతమ్మగారూ! ఆచరించగల్గే వాళ్ళే యివన్నీ చెప్పాలి. చెప్పేవాళ్ళే ఆచ

రించాలి. ఈ రెండూ చేయని వాళ్ళంటే అసహ్యం నాకు....అభరు మాటగా చెప్తున్నాను. నేను మీ అబ్బాయికి పైసా కట్నం యివ్వను. నా క్వాలిఫికేషన్స్ చూసి, నన్ను మెచ్చిన వాడే వివాహం చేసుకుంటాడు' అని గిరుక్కున లోపలికి వెళ్ళిపోయింది సీత.

మరో పదినిముషాలకి ఉమాపతి సీత గదిలోకి వెళ్లాడు.

'వాళ్ళు వెళ్ళిపోయారా!' అడిగింది సీత.

'ఏమిటమ్మా సీతా నువ్వు చేసిన పని? నన్ను నలుగురిలో తలెత్తుకోనీకుండా చేశావు గదా?' బాధ మొహంలో సుళ్ళు తిరుగుతుండగా అన్నాడు.

'నాన్నా! నన్ను క్షమించండి. నేను కట్నం యిచ్చి వివాహం చేసుకోరాదని నిశ్చయించుకున్నాను. మగవాళ్ళతో సమంగా ఆడవాళ్ళు చదువుకుని ఉద్యోగాలు చేస్తున్నప్పుడు మగవాళ్ళకు కట్నం ఎందుకివ్వాలి?' ఆవేశంగా అంది సీత.

ఉమాపతి జాలిగా నవ్వాడు. 'అమ్మా సీతా! నువ్వొక్కదానివే యిలా శపథం చేసినందువల్ల ఈ సమాజం మారుతుందంటావా?'

'లేదు నాన్నా! నాకు ఒకరితో పనిలేదు. నా మనసుకు వ్యతిరేకంగా నేనేమీ చెయ్యదల్చుకోలేదు. మీలాంటివారు—యిచ్చేవారున్నంత వరకు వాళ్ళు కట్నాలు తీసుకుంటూనే వుంటారు. నాలాంటి ఆడపిల్లలు కట్నం అడిగేవారిని చేసుకోమని.... మీలాంటివారు నా కూతురికి కట్నం యివ్వనని శపథం చేస్తే, ఈ కట్నాలు అంత త్వరగా కాకపోయినా కొంత ఆలస్యంగానైనా రూపు మాసిపోతాయి. దయచేసి నామాట వినండి. నాకు పెళ్ళి కాకపోయినా పర్వాలేదుగానీ, కట్నం తీసుకునే వారిని వివాహం చేసుకోను. యిది నా శపథం. నేను యిటీవలే ఈ నిర్ణయాన్ని తీసుకున్నా నాన్నా. నేను మీకు పెద్దకొడుకుననుకోండి..కట్నంకాక, నన్ను, నా వ్యక్తిత్వాన్ని కోరుకునే వారినే వివాహమాడతాను. నా చెల్లాయిలకి అలాగే వివాహం చేస్తాను. యివి పాతరోజులు కావు నాన్నా. నాలాంటి ధైర్యంగల ఆడపిల్లలు ముందుకు రాకపోతే ఈ కట్నాల సమస్య సులువుగా పరిష్కారమవదు.'

ఉమాపతి కూతురి మాటలు నిదానంగా విని భారంగా నిట్టూర్చి, 'నీ నిర్ణయం బాగానే వుంది తల్లీ!...కాని అలాంటివాడు ఏనాటికీ తటస్థపడడనుకో.... అప్పుడైనా వివాహం చేసుకోకుండా ఎలా వుంటావు సీతా?' అన్నాడు.

సీత నవ్వింది. 'ఎంత కాలమైనా వుంటా నాన్నా! ఒకవేళ అలాంటివాడు తటస్థపడనపుడు... చెప్పాగా నాన్నా! నాకు వివాహం కాకపోయినా పర్వాలేదని....ఒంటరిగా నా జీవితాన్ని ఎదుర్కోగల ధైర్యం వుంది....'

ఉమాపతి యిక మాట్లాడలేదు. మనసులోనే నిండు మనసుతో కూతుర్ని ఆశీర్వదించి వూరుకున్నాడు. రాధమ్మగారు ఓపిక వున్నంతవరకు గొణిగి వూరుకుంది. సీత చెవిటిదానిలా విని వూరుకుంది.

ఆ మర్నాడు సీత ఓ నిర్ణయం తీసుకుంది. ఐరావతమ్మగారి కొడుకు దివాకర్‌కు మనసంతా విప్పి, లెటర్ రాసింది.

శ్రీ దివాకర్‌గారికి,

నమస్తే!

అసలు మీ మనసెటువంటిదో — వరకట్నాలపై మీ అభిప్రాయం ఏమిటో ఆరోజు తెలుపలేదు. మీరూ చదువుకున్నవారు. సమాజంలో మంచి హోదాగల వుద్యోగంలో వున్నవారు. అందుచేత మేము డబ్బిచ్చి కొనుక్కునే వస్తువుగా మారిపోవాలా! ఈ వరకట్నాల వల్ల ఎన్ని కుటుంబాలు చితికి నామరూపాలు లేకుండా పోతున్నాయో గ్రహించలేరా? జీవితాంతం కలిసి మెలసి అనురాగంతో కాపురాలు చేయబోయే భార్యాభర్తల మధ్య ఈ 'మనీ బిజినెస్' వుండి తీరాలంటారా? అసలు వరకట్నం ఎందుకివ్వాలి అంటే—'అదో ఆచారం అంతే!' అని తేలిగ్గా జవాబు చెప్పి దాటేయకండి. ఆ ఆచారం ఈ యుగాంతరం వరకూ సాగాలంటారా? జీవితాలను మొదలు నరికిన వృక్షంలా కూల్చే ఆచారం లేకపోతేనేం? వద్దు. వ్యక్తిత్వాన్ని చంపుకుని మొగవారికి దాసోహమనే వివాహం లేకపోతేనేం? ఈ రోజుల్లో స్త్రీ పురుష లిద్దరూ సమానులే! ఈ రోజుల్లో యిద్దరూ వుద్యోగాలు చేస్తునేవున్నారు. అలాంటప్పుడు ఒకరి ఎక్కువేమిటి? ఆలోచించి చూడండి. మీరు కూడా మనస్ఫూర్తిగా అలాటి నిర్ణయం తీసుకోదల్చుకుంటే నా హృదయ కవాటాలు మీకోసం ఎల్లప్పుడూ తెరిచే వుంటాయి.

ఇట్లు

సీత

సీత ఒకటికి పదిసార్లు చదువుకుని తేలిగ్గా వూపిరి పీల్చి వెంటనే వెళ్ళి పోస్టుచేసి వచ్చింది.

వారం రోజులు గడిచాయి. ఒకరోజు సీత ఆఫీసునుంచి వచ్చేసరికి, 'నీకో లెటరు వచ్చింది టేబిల్‌మీద వుంది' అని రాధమ్మగారు చెప్పింది.

కవరు తీసుకుని ఆత్రంగా విప్పింది రాధ. పైన దివాకర్ అని రాసివుంది. కంగారుగా చదవసాగింది.

'సీతగారికి

నమస్తే!

మీ ఉత్తరం చదివాను. మీరు చెప్పినట్లుగానే ఆలోచించాను. మీ రాతల్లోని ఆవేశం కొంచెం నన్ను నవ్వించినా, అందులోని నగ్న సత్యం నన్ను నిలువెల్లా కదిలించింది. ఆరోజు నా అసహాయతకు మన్నించండి. యింతకన్నా నేను ఏం చెప్పలేను. నాకళ్ళు ఒక రకంగా తెరిపించారు. ఈరోజు అమ్మ ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా, మిమ్మల్ని నాదాన్ని చేసుకోవటానికి సిద్ధంగా వున్నాను. ఆనాటినుంచి ఈనాటివరకూ అంటే మీ వుత్తరం వచ్చేవరకు, ఆనాడు మీరు మాట్లాడిన మాటలను ఆలోచిస్తూనే వున్నాను. అది మీ ఉత్తరం వచ్చాక పూర్తి ఆకారం దాల్చింది. నేను మీ ఉద్యోగం చూసి చేసుకుంటున్నానంటే మీరు పొరబడినట్లే! మీ విశిష్టమైన వ్యక్తిత్వం నన్ను అమితంగా ఆకర్షించింది....

ఇట్లు

దివాకర్

సంతోష తరంగాలలో తేలిపోతూ, సీత తండ్రికి చూపింది ఉత్తరాన్ని.

ఉమాపతి మొదట ఆశ్చర్యపోయినా తర్వాత నవ్వేసి 'చాలా ధైర్యశాలివమ్మా. దేశమంతా దివాకర్ లాంటి వ్యక్తులుంటే, అందరి కన్నెపిల్లల జీవితాల్లోనూ నవ వసంతం వెల్లివిరుస్తుంది' అన్నాడు.

ఆ మర్నాడే ఆఫీసులో తెల్సిపోయింది. సీత కల్యాణం విషయం.

సీత క్లోజ్ ఫ్రెండ్ జానకి—కొంటెగా అంది 'ఓహో సీతాకల్యాణం త్వరలోనే జరగబోతుందన్నమాట. చాలా అదృష్టవంతురాలివి సీతా! ఆ పప్పన్నమేదో ఈ నెల్లోనే పెట్టిద్దూ! ఈ నెల్లో పుష్టైదు ముహూర్తాలు వున్నాయట' అంది.

సిగ్గుతో కనురెప్పలను బరువుగా వాల్చేసింది సీత – మనసులో మధురోహలు ముసురుతుండగా. □